క్లుప్తంగా

'కస్తూరిబా గాంధీ'లో ఇంటర్‌లో ఒకేషనల్ కోర్సు

మఠంపల్లి : మండలంలోని బక్కమంతులగూడెం వద్ద గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ప్రభుత్వం అప్‌గ్రేడ్ చేసి 2025–26 విద్యా సంవత్సరం నుంచి ఇంటర్‌లో ఒకేషనల్ కోర్సు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ప్రిన్సిపాల్ విజయకుమారి బుధవారం తెలిపారు. ఒకేషనల్ కోర్సు ఎంపీహెచ్‌డబ్ల్యూలో 40 సీట్లు, జనరల్ కోర్సు సీఈసీలో 40 సీట్లు ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు టీసీ, స్టడీ సర్టిఫికెట్లతో పాఠశాలలో సంప్రదించాలని ఆమె కోరారు.

టీజీ ఆర్‌జేసీ ఫలితాల్లో రాష్ట్ర స్థాయి ర్యాంకులు


ఇఫ్రా తస్నీమ్


టి. రేఖశ్రీ

కోదాడ, చిలుకూరు : ప్రభుత్వం విడుదల చేసిన టీజీ ఆర్‌జేసీ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో కోదాడ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించారు. కోదాడలోని జయ పాఠశాల విద్యార్థి ఇఫ్రా తస్నీమ్ 150 మార్కులకు గాను 138 మార్కులతో రాష్ట్ర స్థాయిలో 4వ ర్యాంక్ సాధించింది. చిలుకూరు గ్రామానికి చెందిన ప్రభుత్వ జూనియర్ కళాశాల అర్థశాస్త్రం అధ్యాపకుడు షేక్ జానిపాషా కుమార్తె ఇఫ్రా తస్నీమ్ రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించడం పట్ల ఆమెను గ్రామస్తులు అభినందించారు. అదేవిధంగా కోదాడ ప్రభుత్వ బాలుర పాఠశాలకు చెందిన టి.రేఖశ్రీ 102 మార్కులతో రాష్ట్ర స్థాయిలో 131వ ర్యాంక్ సాధించింది. ప్రతిభ చూపిన విద్యార్థులను కోదాడ ఎంఈఓ సలీం షరీఫ్ ప్రత్యేకంగా అభినందించారు.

నేరేడుచర్లలో తిరంగా ర్యాలీ

నేరేడుచర్ల : ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన సందర్భంగా నేరేడుచర్లలో పార్టీలకు అతీతంగా బుధవారం భారీ తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అమరవీరులకు జోహార్లు.. జై భారత్ నినాదాలతో నేరేడుచర్ల మారుమోగింది. కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు కొణతం సత్యనారాయణరెడ్డి, బాల వెంకటేశ్వర్లు, కొణతం నాగిరెడ్డి, దూళి పాల ధనుంజయనాయుడు, పేరబోయిన వీరయ్య, కొత్త లక్ష్మణ్, మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, తాళ్ల రమేష్, జింకల భాస్కర్, సురేష్, సత్యనారాయణరెడ్డి, నాగయ్య, నాగేశ్వర్‌రావు తదితరులున్నారు.

సీపీఐ మండల కార్యదర్శిగా చిల్లంచర్ల ప్రభాకర్



మునగాల : సీపీఐ మునగాల మండల కార్యదర్శిగా మండల కేంద్రానికి చెందిన చిల్లంచర్ల ప్రభాకర్ తిరిగి ఎన్నికయ్యారు. బుధవారం మునగాలలోని సీపీఐ కార్యాలయంలో జరిగిన మండల మహాసభలో జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్ సమక్షంలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

29న దేవాలయ భూముల కౌలు వేలం

మునగాల : మండలంలోని బరాఖత్‌గూడెం శివారులో గల శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానానికి చెందిన భూముల కౌలు వేలం పాటను ఈనెల 29న నిర్వహించనున్నట్లు దేవాలయ కార్యనిర్వాహణాధికారి చిట్టిప్రోలు సత్యనారాయణ, ఆలయ కమిటీ చైర్మన్ పోలిశెట్టి శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025– 26 సంవత్సరానికి గాను 25.25 ఎకరాల భూముల కౌలు వేలాన్ని 29 ఉదయం 11 గంటలకు దేవాలయ ఆవరణలో నిర్వహించనున్నట్లు తెలిపారు. వేలం పాటలో పాల్గొనే రైతులు ముందస్తుగా రూ.పదివేలు డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. బహిరంగ వేలంలో సరియైన పాట రానిచో వేలం నిలుపుదల చేసేందుకు, వాయిదా వేసేందుకు ఆలయ కమిటీకి పూర్తి అధికారం ఉందని తెలిపారు.

టెన్త్, ఇంటర్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులకు సన్మానం


విద్యార్థులను సన్మానిస్తున్న గ్రామస్తులు

కోదాడరూరల్ : మండలంలోని రామలక్ష్మీపురంలో టెన్త్, ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను అన్నెం నరసింహారెడ్డి– స్రవంతి దంపతుల ఆధ్వర్యంలో బుధవారం సన్మానించారు. అధ్యాపకులు బుడిగ వీరబాబు, ఆదర్శ పాఠశాల చైర్మన్ జ్యోతిరాణి, కన్నారెడ్డి, లక్ష్మారెడ్డి, సుభాష్‌రెడ్డి, సుబ్బారెడ్డి, సాగర్‌రెడ్డి, అంజిరెడ్డి, రాంరెడ్డి, పాపిరెడ్డి, వెంకటనర్సయ్య, లక్ష్మయ్య, సాంబయ్య ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

మఠంపల్లి : మండల కేంద్రం సమీపంలోని 132/33 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు చేపడుతున్నందున పెదవీడు, మట్టపల్లి, భీల్యానాయక్ తండా విద్యుత్ సబ్‌స్టేషన్‌లకు గురువారం ఉదయం 7 గంటల నుంచి 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు మండల ట్రాన్స్‌కో ఏఈ హరీష్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

రైతులకు మెరుగైన సేవలందించాలి

- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హుజూర్‌నగర్ : రైతులకు వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం మెరుగైన సేవలందించాలని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం హుజూర్‌నగర్‌లో వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో పాలకవర్గంతో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మార్కెట్ అభివృద్ధికి అందరూ కృషి చేయాలని చెప్పారు. మార్కెట్ యార్డ్‌లో కొత్త గోదాం నిర్మించేందుకు, అలాగే పాత గోదాం మరమ్మతులకు ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. మేళ్లచెరువు, చింతలపాలెం మండలాల్లో సబ్ గోదాంలు నిర్మించుటకు స్థలం అన్వేషించాలని సూచించారు. మార్కెట్ కమిటీ సభ్యులు ఖమ్మం, మిర్యాలగూడ, జగ్గయ్యపేట, సూర్యాపేట మార్కెట్ యార్డుల స్టడీ టూర్ చేయాలని అన్నారు. మార్కెట్ యార్డ్, సివిల్ సప్లై గోదాం స్థలాలు ఆక్రమణలకు గురి కాకుండా అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం మంత్రిని పాలకవర్గం, అధికారులు శాలువాలతో సన్మానించి మొక్క అందజేశారు. సమావేశంలో ఏఎంసీ చైర్‌పర్సన్ దేశముఖ్ రాధిక, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగేశ్వరశర్మ, ఆర్డీఓ శ్రీనివాసులు, ఉన్నతశ్రేణి కార్యదర్శి శ్రీధర్, తహసీల్దార్ నాగార్జునరెడ్డి, అధికారులు, పాలకవర్గ సభ్యులు, నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.


హుజూర్‌నగర్ : మంత్రి ఉత్తమ్‌ను సన్మానిస్తున్న చైర్ పర్సన్, పాలకవర్గ సభ్యులు


మఠంపల్లి : విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ప్రారంభిస్తున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పక్కన కలెక్టర్

కాంగ్రెస్ ప్రభుత్వంలో ఊహించని అభివృద్ధి

మఠంపల్లి : ప్రజలు ఊహించని రీతిలో కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి చేస్తూ, సంక్షేమ పథకాలు అందిస్తోందని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. మఠంపల్లి మండలం బక్కమంతులగూడెం వద్ద రూ.2.50 కోట్లతో నిర్మించిన 33/11కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్‌తో కలిసి బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. చెన్నాయిపాలెం సబ్‌స్టేషన్ నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. మట్టపల్లి సబ్‌స్టేషన్‌ను మార్చేందుకు నిధులు మంజూరు చేయిస్తానన్నారు.ఎత్తిపోతల పథకాల వద్ద ట్రాన్స్‌ఫార్మర్లు, కాపర్‌వైర్లు చోరీకి గురవుతున్నాయని రైతులు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఇటీవల మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రం అభివృద్ధికి, యాత్రికుల, భక్తుల మౌలిక వసతులకు రూ.2 కోట్లు మంజూరు చేయించినట్లు తెలిపారు. మట్టపల్లి వద్ద రూ.50 కోట్లతో కృష్ణానదిపై వంతెన, మట్టపల్లి– హుజూర్‌నగర్ రోడ్డు వెడల్పుకు రూ.80 కోట్లు, రూ.10 కోట్లతో చౌటపల్లి– మేళ్లచెరువు రోడ్డు, రూ.3 కోట్లతో బక్కమంతులగూడెం– అల్లీపురం రోడ్డుకు, రూ.4 కోట్లతో చౌటపల్లి– అల్లీపురం రోడ్డు, రూ.28 కోట్లతో అలింగాపురం– అమరవరం రోడ్ల నిర్మాణాలు, అదేవిధంగా రోడ్లు వెడల్పు చేసేందుకు నిధులు మంజూరు చేయించానని తెలిపారు. రోడ్ల పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాసులు, ట్రాన్స్‌కో ఎస్ఈ ఫ్రాంక్లిన్, డీఈ వెంకటకృష్ణయ్య, నాయకులు శివారెడ్డి, మంజీనాయక్, వీరారెడ్డి, ఎల్లారెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

తాడువాయి సొసైటీలో బహిరంగ విచారణ

మునగాల : మండలంలోని తాడువాయి ప్రాథమిక సహకార సంఘంలో జరిగిన అక్రమాలు, అవినీతిపై బుధవారం విచారణాధికారి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ వి.ఇందిర సొసైటీ కార్యాలయంలో బహిరంగ విచారణ జరిపారు. పలువురు రైతులు తీసుకున్న రుణాలను చెల్లించి రశీదులు పొందినప్పటికీ సొసైటీ ఖాతాలో జమ చేయకుండా సిబ్బంది స్వాహా చేసినట్లు గతంలో జరిగిన విచారణలో తేలింది. దీంతో సీఈఓ, ఎస్ఏ, కంప్యూటర్ ఆపరేటర్లను జిల్లా అధికారులు సస్పెండ్ చేశారు. కాగా సొసైటీలో రుణాలు తీసుకొని చెల్లించిన రైతులు బహిరంగ విచారణకు హాజరుకావాలని విచారణాధికారి మూడు రోజుల క్రితం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో కోరారు. బుధవారం సొసైటీ పరిధిలోని నర్సింహులగూడెం గ్రామానికి చెందిన పులి నాగేశ్వరరావు, కలకోవ గ్రామానికి చెందిన గుండు నాగరాజు ఆధారాలతో విచారణ అధికారి ముందు హాజరయ్యారు. తాము రుణం చెల్లించినప్పటికీ సొసైటీలో సిబ్బంది జమచేయలేదని విచారణాధికారి ముందు తెలిపారు. కాగా గురువారం సొసైటీ పరిధిలోని తాడువాయి, వెంకట్రాంపురం, జగన్నాథపురం, మాధవరం గ్రామాలకు చెందిన రైతులు విచారణలో పాల్గొనాల్సి ఉందని విచారణాధికారి ఇందిర తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ ఇన్‌చార్జి సీఈఓ చందా ప్రవీణ్‌రెడ్డి పాల్గొన్నారు.

గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

మోతె: తాటిచెట్టు పైనుంచి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలయ్యాయి. మోతె మండలం రాఘవాపురం గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు దుశ్చర్ల శివ బుధవారం ఉదయం తాటిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు మోకు జారి కిందపడడంతో తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స నిమిత్తం అతడిని 108 వాహనంలో సూర్యాపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం కుటుంబ సభ్యులు హైదరాబాద్‌కు తరలించారు. తాటిచెట్ల పైనుంచి కిందపడిన గీత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని కల్లుగీత కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా కార్యదర్శి మద్ది అంజిబాబు కోరారు.

ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి

నడిగూడెం : ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని ఏపీఓ రవీందర్‌నాయక్ కోరారు. బుధవారం కరివిరాల, కేశ్వాపురం, కాగితరామచంద్రాపురం, వల్లాపురం, సిరిపురం గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించి కూలీలతో మాట్లాడారు. నారాయణపురంలో ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఆయన వెంట ఈసీ శ్రీనివాస్, టీఏలు సురేష్, సతీష్, ఫీల్డ్ అసిస్టెంట్లు అంబేద్కర్, ఉష, స్వరూప, వెంకన్న, సీతారాంరెడ్డి, నాగరాజు ఉన్నారు.

పేదలకు అండగా నిలిచేది కమ్యూనిస్టులే


సీపీఐ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న గన్నా చంద్రశేఖర్

మునగాల : పేదలకు అండగా నిలిచేది కమ్యూనిస్టులేనని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన మండల మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తొలుత జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ.. చట్టసభలలో సీట్లు ఉన్నా లేకపోయినా నిత్యం ప్రజల మధ్య నిలబడి ప్రజా సమస్యల పరిష్కారానికి అలుపెరగని పోరాటం చేస్తున్న కమ్యూనిస్టులే నిజమైన దేశభక్తులని అన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. జాతీయ స్థాయి, రాష్ట్ర స్థాయిలో దేశ సమగ్రత, సమైక్యత కోసం కమ్యూనిస్టులు అంకితభావంతో పనిచేస్తున్నారని అన్నారు. అనంతరం సీపీఐ మండల కార్యదర్శిగా చిల్లంచర్ల ప్రభాకర్‌ను తిరిగి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పార్టీ నాయకులు రాఘవరెడ్డి, శ్రీనివాస్, సాలె రవి, గుగులోతు శివనాయక్, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

పిడుగుపాటుతో భారీ నష్టం

- 38 మేకలు మృతి
- గృహోపకరణాలు దగ్ధం

కోదాడరూరల్ : కోదాడ మండలంలో బుధవారం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షంతో పాటు పిడుగులు పడడంతో భారీ నష్టం వాటిల్లింది. పిడుగుపాటుకు 38 మేకలు మృతి చెందాయి. పలువురి ఇళ్లలోని ఎలక్ట్రానిక్ పరికరాలు దగ్ధమయ్యాయి. నల్లబండగూడెం గ్రామానికి చెందిన బడుగుల లక్ష్మణ్ తన మేకలను గ్రామ శివారులో మేతకు తోలుకెళ్లాడు. ఉరుములు, మెరుపులతో వర్షం పడుతుండటంతో మేకలు వేపచెట్టు కిందకు పరుగెత్తగా.. లక్ష్మణ్ మరో చెట్టుకింద నిల్చున్నాడు. ఆ సమయంలో వేపచెట్టుపై భారీ శబ్దంతో పిడుగు పడడంతో దాని కింద ఉన్న 34 మేకలు అక్కడికక్కడే మృతి చెందాయి. వాటిలో 24 పెద్ద మేకలు, 10 పిల్లలు ఉన్నాయి. అదే విధంగా కాపుగల్లుకు నారాయణపేట జిల్లా దువ్వాడకు చెందిన మేకల కాపరులు మేకలకు మేత కోసం, అలాగే వ్యవసాయ పొలాల్లో పెంటలు (ఎరువులు) పెట్టేందుకు వచ్చారు. గ్రామ శివారులో మేకలు మేతకు వెళ్లగా పిడుగు పాటుకు 4 మేకలు మృతి చెందాయి. ఇక కూచిపూడిలో శెట్టి గోవిందస్వామి ఇంటిపై పిడుగు పడటంతో స్లాబుకు రంధ్రం పడింది. దీంతో ఇంట్లోని రూ.లక్ష విలువ చేసే టీవీ, ఫ్రిడ్జ్, లాప్‌టాప్, వాషింగ్ మిషన్ వంటి ఎలక్ట్రానిక్ పరికరాలు కాలిపోగా ఇంట్లో వారికి ప్రాణపాయం తప్పింది. ఈ నష్టాలపై తహసీల్దార్ వాజిద్ అలీ నివేదిక తయారు చేసి కలెక్టర్‌కు పంపారు.

పిడుగుపాటుతో గృహోపకరణాలు దగ్ధం

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌లో బుధవారం ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. దీంతో పట్టణ పరిధిలోని గోవిందపురంలో సీహెచ్.శాంతమ్మ ఇంటి ఆవరణలో భారీ శబ్దంతో పిడుగు పడటంతో వారి ఇంటితో పాటు పరిసరాల ఇళ్లలోని విద్యుత్ గృహోపకరణాలు దగ్ధం అయ్యాయి.

జలగం జనార్దన్‌కు ఘన నివాళి


కోదాడరూరల్ : జనార్దన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

కోదాడరూరల్ : పట్టణంలోని లాల్ బంగ్లాలో బుధవారం సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో పార్టీ రాష్ట్ర నాయకుడు జలగం జనార్దన్ (జెన్ను) 4వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అరుణోదయ జిల్లా అధ్యక్షుడు ఉదయగిరి మాటాడారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి నరసింహారావు, రామనర్సయ్య, మైసయ్య, విజయ్, వీరబాబు, సైదులు, సలీం, రవితేజ, కొండయ్య, ఖాసీం ఉన్నారు.

మునగాలలో..

మునగాల : పేద ప్రజల పక్షాన పోరాడిన వ్యక్తి జలగం జనార్దన్ (జెన్ను) అని సీపీఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ సీనియర్ నాయకుడు వక్కంతుల ప్రభాకర్‌రావు అన్నారు. మండలంలోని కొక్కిరేణిలో బుధవారం జలగం జనార్దన్ నాల్గవ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి పోటు లక్ష్మయ్య, సీనియర్ నాయకులు ధరావత్ రవి, ఎల్లావుల సైదులు, గ్రామశాఖ నాయకులు ధరావత్ సైదా, వీరబోయిన బాలయ్య, వట్టెపు కోటయ్య, బ్రహ్మం, శివ, కోటయ్య, నాగరాజు, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కామళ్ల నవీన్, మాశెట్టి అంజయ్య, శ్రీరాములు, నరేష్, కనకారావు, సాంబయ్య పాల్గొన్నారు.

జెన్ను మృతి విప్లవోద్యమానికి తీరని లోటు

గరిడేపల్లి : సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ సభ్యుడు జలగం జనార్దన్ (జెన్ను) మృతి విప్లవోద్యమానికి తీరని లోటని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి పోటు లక్ష్మయ్య అన్నారు. బుధవారం మండలంలోని వెలిదండ గ్రామంలో జెన్ను నాలుగవ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా జెన్ను చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ గ్రామ శాఖ కార్యదర్శి మేకల కనకారావు, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కామళ్ల నవీన్, పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.రవి, ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు కామళ్ల శ్రీను, నాయకులు మాశెట్టి అంజయ్య, సాంబయ్య, అంజయ్య, బ్రహ్మయ్య, వల్లపుదాసు నరేష్, సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివి


కోదాడ : రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు


నేరేడుచర్ల : కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..

కోదాడ : దేశాన్ని శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకే దక్కుతుందని, ఆయన సేవలు మరువలేనివని పలువురు కాంగ్రెస్ నాయకులు అన్నారు. బుధవారం రాజీవ్‌గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని కోదాడలోని రాజీవ్‌చౌక్ వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవేటి రామారావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎస్‌కె.బషీర్, నాయకులు పార సీతయ్య, చింతలపాటి శ్రీనివాస్, పాలూరి సత్యనారాయణ, గంధం యాదగిరి, ఈదుల కృష్ణయ్య, రాయల కృష్ణ, పంది తిరపతయ్య, మాతంగి బసవయ్య, బాగ్దాద్, ముస్తఫా, గుడుగుంట్ల సాయి తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్‌గాంధీకి ఘన నివాళి

కోదాడరూరల్ : దేశాభివృద్ధికి మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ చేసిన సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి అన్నారు. రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా బుధవారం మండలంలోని గుడిబండ, తొగర్రాయి, గణపవరంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాసరెడ్డి, ఎండి.రఫి, ఇర్ల నర్సింహారెడ్డి, ఎరగాని లక్ష్మయ్య, కుక్కడపు సైదులు, ఇర్ల సీతరాంరెడ్డి, అమరనాయని వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

చిలుకూరులో..

చిలుకూరు : దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతిని బుధవారం చిలుకూరు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు షేక్ సోందుమియా, పార్టీ మండల వర్కింగ్ అధ్యక్షుడు యడవెల్లి పుల్లారావు, రైతు సంఘం నాయకులు అలసకాని వెంకటయ్య, మాజీ సర్పంచ్ కొడారు బాబు, నాయకులు కొండా నరేష్, నాగేశ్వరరావు, సైదిరెడ్డి, పొందూరి రమేష్, భిక్షం, శంభిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మునగాలలో..

మునగాల : మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతిని బుధవారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గ్రామశాఖ అధ్యక్షుడు కొమ్ము ఈదారావు, సోషల్‌మీడియా కోఆర్డినేటర్ మండవ శ్రీనివాస్‌గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు చింతకాయల నాగరాజు, విజయ్‌కుమార్‌గౌడ్, మధుశర్మ, గోవర్ధన్, కిశోర్, శ్రీను, నవీన్ పాల్గొన్నారు.

నేరేడుచర్లలో..

నేరేడుచర్ల : రాజీవ్‌గాంధీ వర్ధంతిని బుధవారం నేరేడుచర్లలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. రాజీవ్ గాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొణతం చిన వెంకట్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మున్సిపల్ మాజీ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్‌రెడ్డి, డైరెక్టర్ మచ్చ శ్రీను, మాజీ సర్పంచ్‌లు వెంకటేశ్వర్లు, చింతమళ్ల సైదులు, రణపంగ నాగయ్య, ఇస్తియాక్, రాచకొండ అజయ్, పాండునాయక్, పిచ్చయ్య, జానయ్య, సతీష్, రవి తదితరులు ఉన్నారు.

మోతెలో..

మోతె : రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా మోతె మండల కేంద్రంలో బుధవారం రాజీవ్‌గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకుడు సామ వెంకటరెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వృద్ధులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. మోతె మండలానికి సాగు, తాగు నీరు అందించేందుకు గాను లిఫ్ట్ ఇరిగేషన్‌కు నిధులు మంజూరు చేసినందుకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి చిత్రపటాలకు నాయకులు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ మాతృనాయక్, నాయకులు బొక్క ఉపేందర్‌రెడ్డి, ఐదబోయిన వెంకన్న, బొడ్డు సాలయ్య, బొల్లం నారాయణ, జలగం ఆంజనేయులు, మిక్కిలినేని రాము, దోసపాటి చిరంజీవి, జహంగీర్, తదితరులు పాల్గొన్నారు.


హుజూర్‌నగర్‌రూరల్ : గోపాలపురంలో..

గోపాలపురంలో..

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని గోపాలపురంలో దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ 34వ వర్ధంతిని ఐఎన్‌టీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు బెల్లంకొండ గువరయ్యగౌడ్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు ముక్కంటి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


చిలుకూరులో..


మునగాలలో..


మోతెలో..

వైభవంగా విగ్రహాల ప్రతిష్ఠ


ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠిస్తున్న అర్చకులు, గ్రామస్తులు

మఠంపల్లి : మండలంలోని హనుమంతులగూడెంలో నూతనంగా నిర్మించిన రామాలయంలో సీతారామ లక్ష్మణ, ఆంజనేయస్వామి,, ధ్వజస్తంభం, గ్రామ దేవతలైన ముత్యాలమ్మ, అంకమ్మ, పోతరాజుల విగ్రహాల ప్రతిష్ఠాపన వేడుకను బుధవారం వైభవంగా నిర్వహించారు. యాజ్ఞీకులు లక్ష్మీనారాయణశర్మ ఆధ్వర్యంలో సుప్రభాతసేవ, గణపతిపూజ, పుణ్యాహవచనం, గర్తన్యాసం, బీజన్యాసం, దాతున్యాసం, మహాసంకల్పంతో యంత్ర బింబస్థాపన చేసి విగ్రహాల ప్రతిష్ఠ నిర్వహించారు. అదేవిధంగా హోమం పూర్ణాహుతి గావించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో అర్చకులు శ్రీరామయ్యశర్మ, రాజశేఖరశర్మ, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

విద్యతోనే సమాజాభివృద్ధి



ఎస్ఎస్‌రావును సన్మానిస్తున్న నిర్వాహకులు

కోదాడ : విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని కోదాడ వాసవీ క్లబ్ అధ్యక్షుడు ఎస్.ఎస్ రావు అన్నారు. బుధవారం కోదాడలోని బాపిస్ట్ చర్చిలో యువవికాసం కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సెమినార్‌లో ఆయన పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో చర్చి నిర్వాహకులు యేసయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

భిక్షమయ్య ఆశయ సాధనకు కృషిచేయాలి

గరిడేపల్లి : సుందరి భిక్షమయ్య ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు నాగారపు పాండు అన్నారు. బుధవారం మండలంలోని కీతవారిగూడెంలో సీపీఎం సీనియర్ నాయకుడు సుందరి భిక్షమయ్య 9వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. సీపీఎం మండల కార్యదర్శి ఎస్‌కె యాకూబ్, జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం, మాజీ సర్పంచ్ రాచమళ్ల రామస్వామి, దోసపాటి భిక్షం, వలీ, శ్రీనివాస్, రాఘవయ్య, రమ, సత్యనారాయణ, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

కంఠమహేశ్వరస్వామి ఆలయంలో వేడుకలు ప్రారంభం


పూజల్లో పాల్గొన్న మాలధారులు

మఠంపల్లి : మండల కేంద్రం సమీపంలోని అల్లీపురంలో గౌడ కులస్తులు నూతనంగా నిర్మించిన శ్రీకంఠమహేశ్వరస్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలను బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాలధారణ ధరించి పూజలు చేశారు. ఈనెల 22న దేవతా విగ్రహాల ఊరేగింపు, జలాదివాసం, 23న ఆలయం హోమం, పంచామృతాభిషేకం, రాత్రి దీపోత్సవం, 24న ఉదయం విగ్రహాలకు ప్రాణ ప్రతిష్ఠ, సాయంత్రం బోనాల ఊరేగింపు, శ్రీకంఠమహేశ్వరస్వామి, సురమాంబదేవి అమ్మవారి కల్యాణం, అన్నదానం, 25న మోకు ముస్తాదులకు ప్రత్యేక పూజలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. గౌడపురాణం, సురమాంబదేవి నాటక ప్రదర్శనలు ఉంటాయని పేర్కొన్నారు.

25 సీపీఐ మహాసభ

మఠంపల్లి : మండలంలోని వరదాపురంలో ఈనెల 25న నిర్వహించనున్న సీపీఐ మండల మహాసభను జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధూళిపాళ ధనుంజయనాయుడు కోరారు. బుధవారం ఆయన మఠంపల్లిలో విలేకరులతో మాట్లాడారు. సమావేశంలో మండల సీపీఐ కార్యదర్శి అమరారపు పున్నయ్య, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, మాజీ ఎంపీటీసీ లాల్యానాయక్, సీనియర్ నాయకులు దాశరథిరామకృష్ణ, వెంకటయ్య, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పఠాన్ హుస్సేన్‌ఖాన్ వర్ధంతి

మఠంపల్లి : రఘునాథపాలెం పీఏసీఎస్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ సీనియర్ నేత, తాజా మాజీ సర్పంచ్ జానిబీ భర్త పఠాన్ హుస్సేన్ ఖాన్ వర్ధంతిని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం స్థానికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ యన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య, మాజీ సర్పంచ్ జానిబీ, మండల నాయకులు పఠాన్‌హఫీజ్‌ఖాన్, పందిరి ప్రతాపరెడ్డి, సాముల పుల్లారెడ్డి, సుధాకర్‌రెడ్డి, నరసింహారావు, వెంకటేశ్వరరావు, పెద్దహసన్‌సా, పాల్గొన్నారు.

బియ్యం అందజేత

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని గోపాలపురంలో ఉన్న శ్రీఆంజనేయస్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి వేడుకలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఆలయంలో అర్చకులు బుధవారం మాన్యసూక్తాభిషేకం, సహస్ర దళాలతో అర్చన, గంధ సింధూరం, తమలపాకులతో అభిషేకం, మంగళశాసనం, ఆరగింపు నిర్వహించారు. మాజీ కౌన్సిలర్ కుటం సైదులు అన్నదాన కార్యక్రమానికి 100 కేజీల బియ్యం అందజేశారు. అర్చకులు ఆలహరి నర్సింహాచార్యులు, అన్వేష్‌కుమార్ చార్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు అర్థవంతంగా బోధించాలి

కోదాడ : ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠాలు అర్థవంతంగా బోధించాలని కోదాడ ఎంఈఓ సలీం షరీఫ్ కోరారు. కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న ఐదు రోజుల వృత్యంతర శిక్షణలో భాగంగా బుధవారం రెండవరోజు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో రామానాయక్, వేణుబాబు, పద్మ, రవీందర్, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

మోతె : విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని మండల విద్యాధికారి కె.గోపాల్‌రావు అన్నారు. మండల కేంద్రంలో ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న శిక్షణలో భాగంగా బుధవారం ఆయన పాల్గొని మాట్లాడారు. మండల రిసోర్స్ పర్సన్స్ ముంత శ్రీను, ఆర్.నాగయ్య, చెరుకు సింహాద్రి, ధరావత్ లాలు, వీరస్వామి, బ్రహ్మాచారి, సాయిశ్యాం, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

వైభవంగా నిత్య కల్యాణం

మఠంపల్లి : మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో బుధవారం శ్రీరాజ్యలక్ష్మి, చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కల్యాణాన్ని అర్చకులు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎదుర్కోళ్ల మహోత్సవం నిర్వహించారు. కల్యాణ వేడుకలో భాగంగా విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, రక్షాభందనం, రుత్వి గ్వరణం, మాంగల్యధారణ, తలంబ్రాలతో నిత్యకల్యాణాన్ని కమనీయంగా నిర్వహించారు. ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, ఈఓ నవీన్‌కుమార్, అర్చకులు శ్రీని వాసాచార్యులు, పద్మనాభాచార్యులు బదరీ నారా యణాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, ఆంజనేయాచార్యులు, వంశీకృష్ణమాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.